# సంబడం

బంగారంలాంటి కొత్తకోడలు - కోమలి బాధ చూస్తుంటే కోటయ్య మనసంతా కొంగలుదొక్కిన మడుగైపోతూంది. ఆందోళన పెరిగిపోతోంది.

నెలరోజుల ట్రైనింగ్‌కని నిన్న రాత్రి హైదరాబాదు వెళ్లిన కొడుకు ఈ రోజు ఉదయం ఏ.పి. ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి బయలుదేరాడు. అతడింకా రైల్లోనే ఉన్నాడు.

కోటి కోర్కెలు కొంగున ముడేసుకుని కోడలిగా... రాబోయే ముందు కోమలికి తెలుసు మామగారు వ్యాపారం చేస్తున్నారని, భర్త ఉద్యోం చేస్తున్నాడని. మెడలో మూడు ముళ్లు పడి మూన్నాళ్లు కాలేదింకా, భర్తవెంట ఏడడుగులు నడిచి, సుబాష్ రోడ్‌లోని మూడంతస్తుల మేడలో అడుగుపెట్టింది. అత్తారింట్లో కుటుంబ సభ్యుల మనస్తత్వాలు అర్థమైపోతున్నాయి. పెళ్లయి అత్తవారింటికి వెళ్లిన ఆడపడుచు, హైదరాబాదులో ఎమ్మే చదువుతున్న మరిది, అమృతమూర్తి అత్తగారు... అంతా బాగానే ఉన్నారు గానీ, మామగారి వ్యవహారమే... అరికాలి మంట నెత్తికెక్కిస్తుంది.

అవసరాన్ని ఆచితూచి, అంచనా వేసి, అంతవరకే వంటా వార్పూ చెయ్యాలంటాడు. అందరూ తినగా మిగిలిన అన్నం మరుసటి రోజు అవతల పారేస్తుంటే అగ్గిమీద గుగ్గిలమైపోతాడు.

"అన్నం పరబ్రహ్మ స్వరూపం. దాన్నాలా పారేస్తుంటే అన్నపూర్ణకు కోపమొస్తుంది. ఇంట్లోంచి వెళ్లిపోతుంది. అప్పుడు మనమంతా మనిషికో చిప్ప పట్టుకుని అడుక్కుతినాలి !" అని కేకలేస్తాడు.

ఇంట్లో నేలమీద ఎక్కడన్నా బియ్యం గింజ కనిపిస్తే చాలు స్వయంగా, సగౌరవంగా దాని లేవనెత్తి బియ్యం డబ్బాలో వేస్తాడు. వంటింట్లో రెండు పోపుగింజలు గాని, నాలుగు ఉప్పురవ్వలు గాని నేలమీద కనిపిస్తేచాలు. ముల్లోకాలు తలకిందులైపోయినట్టు ఒకటికి నాలుగుసార్లు గొణుక్కుంటాడు.

పల్లెటూరి రైతులవద్ద కిలో, అరకిలో నెయ్యి కొని డబ్బాల్లో నింపేస్తాడు. ఆ డబ్బాల నెయ్యిని హైదరాబాదు తీసుకెళ్లి మంచి లాభానికమ్మేస్తాడు. ఇల్లంతా నెయ్యి ఘుమఘుమలు బాగానే ఉంది. అతని లేకితనమే పరువును పంచనామా చేసిపారేస్తుంది.

ఓరోజు వంటింట్లో నెయ్యి వెచ్చబెట్టేముందు అందులో పొరపాటున నాలుగైదు కందిపప్పు గింజలు పడినాయి. వెంటనే ఆ పప్పుగింజల్ని ప్రాణాలతో బయటకి తీశాడు. వాటికంటుకున్న నెయ్యిని అత్యంత జాగ్రత్తగా విడదీసి పప్పు డబ్బాలో వేశాడు.

'అబ్బా ! ఇంత పిసినారితనమా !' బుర్రలో భూగోళం గిర్రున తిరిగింది కోమలికి.

"మావయ్య అంత ఇదిగా ప్రవర్తిస్తారెందుకత్తయ్యా ?" అడిగింది సీతమ్మను అసహ్యాన్నంతా అదిమిపెట్టి.

"ఎంత ఇదిగా ప్రవర్తిస్తున్నారమ్మా?"

"ఆ నాలుగైదు పప్పుగింజల విలువెంతా ?" లోపల కుతకుతలాడిపోతోంది.

"ఒస్... అదా !" చిన్నగా నవ్వింది. రూపాయి కాసంత కుంకుమబొట్టు తళుక్కుమంది. "చిట్టెడు చిట్టెడే పుట్టెడవుతాయి కదా!" కొట్టిపారేసింది.

"గంతకు దగ్గ బొంత!" అనుకుని ఊరుకుంది.

భర్త ఆఫీసునుండి వచ్చాక ఆ సంగతి చెప్పేసింది.

ఆ మహానుబావుడు కిమ్మనడే ! ఎంతైనా కన్నతండ్రి కదా !

అతనికేం, మహారాజు ! ఢిల్లీకి దర్జాగా వెళ్లాడు.

కొడుకు వచ్చేదాకా కోడల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలని నిర్ణయించుకుంది సీతమ్మ.

పొద్దున నిద్ర లేస్తూనే "కడుపులో నొప్పిగా ఉంది అత్తయ్యా !" అంది కోమలి మొహం కడుక్కుంటూ.

"పైత్యం చేసిందేమో ...!" అంది తను.

కొంచెం సేపయ్యాక "అమ్మ ! మాయదారి కడుపునొప్పి ... ఎక్కువైందత్తయ్యా !" బాధపడుతూ చెప్పింది.

సీతమ్మ హడలిపోయింది.

"ఏమండీ ! కోమలికి కడుపునొప్పి, బాధపడుతోందండీ" భర్తతో చెప్పేసింది. కోటయ్య వెంటనే డాక్టర్ని పిలిపించి చూపించాడు. డాక్టరు రాసిచ్చిన మందులు తెచ్చి ఇచ్చాడు.

గంటసేపయ్యాక మళ్లీ గిలగిల్లాడిపోతోంది.

"అమ్మో... హమ్మో... నొప్పి... అబ్బో...!" మెలికలు తిరిగిపోతోంది. పై ప్రాణాలు పైననే ఎగిరిపోతున్నట్టనిపించింది సీతమ్మకి.

ఆ బాధ తనకే కలుగుతున్నట్టుంది కోటయ్యకు.

"ఇహ లాభం లేదు. నర్సింగ్ హోమ్ కెళ్లాల్సిందే !" అన్నాడు. ఆఘమేఘాలమీద ఆటో పిలిపించాడు.

శివాజీనగర్ దాకా తీసుకెళ్లాడు. పట్నంలో పేరున్న రోహిణీ నర్సింగ్ హోమ్‌లో చేర్పించాడు.

పాలరాయి పరిచిన నర్సింగ్‌హోమ్ శుచీ శుభ్రతకు మారుపేరులా ఉంది. నర్సుల చిరునవ్వుల పలకరింపు రోగాన్ని మాయం చేసేలాగుంది.

ఎక్స్‌రే, బ్లడ్ టెస్ట్, ఇ.సి.జి., యూరిన్ టెస్ట్ పూర్తి చేశారు. స్కానింగ్ చేసి చూశారు. పదేళ్లుగా ప్రాక్టీసు చేస్తున్న స్పెషలిస్ట్ డాక్టరుకు ఎందులోనూ, ఏ లోపమూ కనిపించలేదు.

"ఎందుకైనా మంచిది, హైదరాబాదు నిమ్స్‌కు తీసుకెళ్లి చూపించండి!" అని ఉత్తరం రాసిచ్చాడు.

టాక్సీ కారు తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాడు కోటయ్య.

... ఇప్పటికే వేలల్లో ఖర్చయింది. హైదరాబాదు వెళ్తే మరికొన్ని వేల ఖర్చు... కోమలి మనసు చివుక్కుమంది.

"అత్తయ్యా !" అదోలా పిలిచింది.

"ఆ నాలుగైదు పప్పుగింజల విలువెంతా ?" లోపల కుతకుతలాడిపోతోంది.

"ఓస్... అదా !" చిన్నగా నవ్వింది. రూపాయి కాసంత కుంకుమబొట్టు తళుక్కుమంది. "చిట్టెడు చిట్టెడే పుట్టెడవుతాయి కదా!" కొట్టిపారేసింది.

"గంతకు దగ్గ బొంత!" అనుకుని ఊరుకుంది.

భర్త ఆఫీసునుండి వచ్చాక ఆ సంగతి చెప్పేసింది.

ఆ మహానుబావుడు కిమ్మనడే ! ఎంతైనా కన్నతండ్రి కదా !

అతనికేం, మహారాజు ! ఢిల్లీకి దర్జాగా వెళ్లాడు.

కొడుకు వచ్చేదాకా కోడల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలని నిర్ణయించుకుంది సీతమ్మ.

పొద్దున నిద్ర లేస్తూనే "కడుపులో నొప్పిగా ఉంది అత్తయ్యా !" అంది కోమలి మొహం కడుక్కుంటూ.

"పైత్యం చేసిందేమో ...!" అంది తను.

కొంచెం సేపయ్యాక "అమ్మ ! మాయదారి కడుపునొప్పి ... ఎక్కువైందత్తయ్యా !" బాధపడుతూ చెప్పింది.

సీతమ్మ హడలిపోయింది.

"ఏమండీ ! కోమలికి కడుపునొప్పి, బాధపడుతోందండీ" భర్తతో చెప్పేసింది. కోటయ్య వెంటనే డాక్టర్ని పిలిపించి చూపించాడు. డాక్టరు రాసిచ్చిన మందులు తెచ్చి ఇచ్చాడు.

గంటసేపయ్యాక మళ్లీ గిలగిల్లాడిపోతోంది.

"అమ్మో... హమ్మో... నొప్పి... అబ్బో...!" మెలికలు తిరిగిపోతోంది. పై ప్రాణాలు పైననే ఎగిరిపోతున్నట్టనిపించింది సీతమ్మకి.

ఆ బాధ తనకే కలుగుతున్నట్టుంది కోటయ్యకు.

"ఇహ లాభం లేదు. నర్సింగ్ హోమ్ కెళ్లాల్సిందే !" అన్నాడు. ఆఘమేఘాలమీద ఆటో పిలిపించాడు.

శివాజీనగర్ దాకా తీసుకెళ్లాడు. పట్నంలో పేరున్న రోహిణీ నర్సింగ్ హోమ్‌లో చేర్పించాడు.

పాలరాయి పరిచిన నర్సింగ్‌హోమ్ శుచీ శుభ్రతకు మారుపేరులా ఉంది. నర్సుల చిరునవ్వుల పలకరింపు రోగాన్ని మాయం చేసేలాగుంది.

ఎక్స్‌రే, బ్లడ్ టెస్ట్, ఇ.సి.జి., యూరిన్ టెస్ట్ పూర్తి చేశారు. స్కానింగ్ చేసి చూశారు. పదేళ్లుగా ప్రాక్టీసు చేస్తున్న స్పెషలిస్ట్ డాక్టరుకు ఎందులోనూ, ఏ లోపమూ కనిపించలేదు.

"ఎందుకైనా మంచిది, హైదరాబాదు నిమ్స్‌కు తీసుకెళ్లి చూపించండి!" అని ఉత్తరం రాసిచ్చాడు.

టాక్సీ కారు తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాడు కోటయ్య.

... ఇప్పటికే వేలల్లో ఖర్చయింది. హైదరాబాదు వెళ్తే మరికొన్ని వేల ఖర్చు... కోమలి మనసు చివుక్కుమంది.

"అత్తయ్యా !" అదోలా పిలిచింది.

"ఎలా ఉందమ్మా ?" గుడ్లనీరు గుడ్లల్లో కుక్కుకుంటోంది సీతమ్మ.

"ఇప్పుడు నొప్పి లేదత్తయ్యా ! ఇంటికెళ్దాం !"

ఆశ్చర్యంగా చూసింది. కాసేపు నోటమాట రాలేదు సీతమ్మకు. ఆ తర్వాత భర్తతో చెప్పింది. మంచం వద్దకు పరుగెత్తుకొచ్చాడు కోటయ్య.

"డబ్బు ఖర్చుఅవుతుందని అలా అంటున్నావు కదమ్మా ?"

"క్కా... క్కాదు, మావయ్యా ! నొప్పి లేదు !"

"చూడమ్మా...! " కోడలికి నచ్చచెప్పాలనుకున్నాడు.

"మనిషి డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నిజమే, కానీ సంపాదించేటప్పుడు పిసినారిగా ఉండాలి, ఖర్చు చేసేటప్పుడు ఉదారంగా ఉండాలి. మనిషి డబ్బును సంపాదిస్తాడు గానీ, డబ్బు మనిషిని సంపాదించదు. నువ్వేమి ఇదిగావద్దు. హైదరాబాదు వెళ్దాం !"

"ప్లీజ్ మావయ్యా!" లేచి కూర్చుంది. "ఇంటికెళ్దాం. దయచేసి నా మాట వినండి, మావయ్యా !" బతిమాలింది.

ఆటోలో ఇంటికొచ్చారు. ఎవ్వరి సహాయం లేకుండా ఆటో దిగి లోపలకొచ్చింది కోమలి. ఇప్పటిదాకా మెడకోసిన కోడిలా గిలగిల్లాడిన కోడలు, లేడిపిల్లలా గంతులేస్తూ లోపలికొచ్చిందే !... పెద్దవాళ్లు మొహాలు చూసుకున్నారు.

"నన్ను క్షమించండి, మావయ్యా !" కోటయ్య పాదాలు స్పృశించింది కోమలి. అత్తగారికి పాదాభివందనం చేసింది.

"ఇదేమిటీ... పాత తెలుగు సినిమాలాగా ఎందుకీ పాదాభివందనాలు ?" భార్యనడిగాడు కోటయ్య.

"నాక్కూడా తెలియదండీ!" బుగ్గలు నొక్కుకుందామె.

కోమలి గుండె చెరువైపోయింది. "మామగారి గుండె బండరాయనుకున్నాను..." పాప భీతి ఒళ్లంతా పాకిపోతోంది. "నాకేదన్నా రోగమొస్తే మామగారేం చేస్తారోనని... చి... చిన్న... నాటకమాడాను. న్నా... నాకసలు నొప్పే లేదు !" కళ్ల ఊట చెలమలైపోయాయి.

"మరైతే పరీక్షలో నేను పాసయ్యానా కోడలా ?" నవ్వాలో, బాధపడాలో అర్థంగాక చూపులు అర్ధాంగివైపు మళ్లించాడు కోటయ్య.

"బాగానే ఉంది సంబడం !" చేతులూ, మూతులూ తిప్పి ముక్కుమీద వేలేసుకుంది సీతమ్మ.

**ఆంధ్రప్రభ వారపత్రిక, తేది : 25-10-1999**